# డల్లాస్‌లో 'నెల నెల తెలుగు వెన్నెల'

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వారి తెలుగు సాహితీవేదిక 20వ నెల నెల తెలుగు వెన్నెల కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఒక రెస్టారెంట్‌లో ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. అమెరికాలోని వివిధ ప్రాంతాలనుంచి ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది సాహితీ ప్రియులు హాజరయ్యారు. పద్మశ్రీ ఎస్.వి.రామారావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

నందివాడ ఉదయభాస్కర్ తన స్వీయ కవితను చదివి వినిపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభం అయింది. ఆ తరువాత చంద్ర కన్నెగంటి మాట్లాడుతూ తెలుగు కవిత్వంలోని కొన్ని విశేషాంశాలను సభికులకు తెలియజెప్పారు. ఆ తరువాత సురేష్ మండువ కొత్తగాలి కవితా సంపుటి సభికులను ఆకట్టుకుంది. తరువాత లక్ష్మీనాగ్ సూరిభొట్ల ఉగాది కవితలు వినిపించారు. ముఖ్యఅతిథి ఎస్.వి.రామారావు గురించి, తోటకూర ప్రసాద్ సభకు పరిచయం చేశారు.

ముఖ్యఅతిథి రామారావును శ్యామల రుమాళ్ల, శాంత పులిగండ్ల, పూర్ణ నెహ్రూ తదితరులు దుశ్శాలువతో సత్కరించారు. టాన్‌టెక్స్ ఉపాధ్యక్షుడు ఎస్.ఎం.ఎస్.రెడ్డప్ప పుష్పగుచ్ఛం, సాహితీవేదిక జ్ఞాపికలను అందించారు. ఎం.వి.ఎల్.ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

namasteandhra.com